క్లుప్తంగా

ఓటుకు నమోదు చేసుకోవాలి

మణుగూరురూరల్: ఖమ్మం-నల్లగొండ-వరంగల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులందరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పినపాక నియోజకవర్గంలో ఇప్పటివరకు కేవలం 20శాతం మంది మాత్రమే ఓటు కోసం నమోదు చేసుకున్నారని, మిగతా 80శాతం మంది పట్టభద్రులు కూడా నమోదు చేసుకుని జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. నవంబర్ ఒకటో తేది, 2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులైన డిగ్రీ, డిప్లొమా అభ్యర్థులు ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓటు కోసం నమోదు చేసుకోవాలని సూచించారు.

వ్యక్తిపై కోతుల దాడి

ములకలపల్లి: వానరాల వికృత చేష్టలతో జనం అల్లాడున్నారు. జనావాసాలోకి కోతుల చొరబడడంతో పిల్లలు, మహిళలు భయభ్రాంతులకు గురౌతున్నారు. మండలపరిధిలోని జగన్నాథరంలో ఆదిమూలం యాదగిరి అనేవ్యక్తిపై ఆదివారం వానరమూక దాడిచేశాయి. మీదపడి రక్కడంతో గోటిగాట్లుపడి, రక్తస్రావమైంది. కోతుల నుంచి రక్షించాలని, తక్షణమే కోతులను గ్రామాల నుండి తరలించాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

భద్రాచలంటౌన్: భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో అంతరాష్ట్ర తెలుగు నాటకోత్సవ సాంస్కృతిక సంబరాల బ్రోచర్‌ను నిర్వహకులు ఆదివారం ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఫిబ్రవరి 4 నుంచి 6 వరకు అంతరాష్ట్ర తెలుగు నాటకోత్సవ సాంస్కృతిక సంబురాలను వైభంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాకాల దుర్గాప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్ రామారావు, వంశీకృష్ణ, తాళ్లపూడి రాము, వెంకటరెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, వెంకటాచారి, కృష్ణయ్య, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు చెల్లించొద్దు

ములకలపల్లి: ప్రభుత్వం రైతు రుణాలు మాఫీ చేసేవరకూ బ్యాంకు రుణాలు చెల్లించొద్దని తెలంగాణా రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాని ఐలయ్య పిలుపునిచ్చారు. ములకలపల్లిలో ఆదివారం జరిగిన సంఘ మండలకమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. కార్పొరేట్లకు లక్షలాది కోట్ల రూపాయలు మాఫీ చేసిన ప్రభుత్వం, రైతు రుణమాఫీలో మాత్రం తాత్సారం చేస్తోందని విమర్శించారు. వెంటనే రుణమాఫీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘ జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యానారాయణ, మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, గోపగాని లక్ష్మీనర్సయ్య, గొగ్గెల ఆదినారాయణ, వర్సా శ్రీరాములు, శ్రీదేవి. గద్దం వెంకటేశ్వర్లు, కుర్సం ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

చర్లలో అన్నదానం

చర్ల: మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ఆదివారం చర్లలో అన్నదానం నిర్వహించారు. చర్లకు చెందిన తోటపల్లి రాములు జ్ఞాపకార్థం వారు కుమారులు అందించిన ఆర్థిక సాయంతో చర్లలోని గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుంచి సంతకు వచ్చిన సుమారు 300 మంది ఈ అన్నదానంలో పాల్గొని భుజించారు. మీ కోసం మేమున్నాం టీం చైర్మన్ లయన్ నీలి ప్రకాశ్, దాతలు తోటపల్లి నర్సింహారావు, తోటపల్లి మాధవరావు, తోటపల్లి శ్రీను కమిటీ సభ్యులు ముమ్మనేని అరవింద్, మర్ల ప్రసాద్, గొట్టిపాటి శ్రీనివాసరావు, జవ్వాది సతీష్‌కుమార్, నెహ్రూ, దొడ్డా ప్రభుదాస్, చారి, కొమారి శ్రీను పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా శ్రీను

మణుగూరురూరల్: పట్టణంలోని మణుగూరు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో మండల అధ్యక్ష పదవికి ఆదివారం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల భరిలో తనుగుల శ్రీను, కొత్తపల్లి సీతారాములు,బూర్ల శ్రీనివాస్‌లు నిలబడ్డారు. ఎంతో రసవత్తరంగా జరిగిన ఈ ఎన్నికలో తనుగుల శ్రీను సమీప అభ్యర్థులపై 30 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తనుగుల శ్రీను గెలుపు పట్ల సంఘం పెద్దలు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

రూ.లక్ష విరాళం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని నారాయణపురం గ్రామ శివారులోని కట్టమైసమ్మ తల్లి ఆలయానికి అదే గ్రామానికి చెందిన కంచర్ల ప్రసాద్ అనే భక్తుడు రూ.లక్ష రూపాయాలు విరాళంగా అందించారు. ఆదివారం నగదును ఆలయ కమిటీ బాద్యులకు అందించగా, తక్షణమే భక్తుల సౌకర్యం కోసం ఆలయం సమీపంలో నూతనంగా బోరు, మోటారు నిర్మాణానికి కేటాయించారు. ఈ మేరకు బోరు నిర్మాణాన్ని కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నిర్మల పుల్లారావు, చిన్నంశెట్టి నరసింహారావు, నులకాని శ్రీను, ఆకుల శ్రీను పాల్గొన్నారు.

తాగునీటికి విద్యుత్ షాక్

- త్రీఫేజ్ సమస్యలతో మిషన్ భగీరథకు అంతరాయం
- 19 గ్రామాలకు మూడు రోజులకోసారి నీటి సరఫరా
- రానున్న వేసవిపై భంగపాటు



కుర్వాపల్లి కొత్తూరు గ్రామంలోని మిషన్ భగీరథ పంప్‌హౌస్

అశ్వాపురం: గిరిజన గ్రామాలకు తాగునీటి సరఫరాకు త్రీ ఫేజ్ విద్యుత్ సమస్యతో గిరిజన గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. త్రీ ఫేజ్ విద్యుత్ సమస్యతో 19 గిరిజన గ్రామాలకు మూడు రోజులకొకసారి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా చేస్తున్నారు.

మండలంలో మారుమూల గిరిజన గ్రామాలకు మిషన్‌భగీరథ తాగునీరు సరఫరా చేసేందుకు మండల పరిధిలోని కుర్వాపల్లి కొత్తూరు గుట్టపై పంప్‌హౌస్ ఉంది. ఈ పంప్‌హౌస్ నుంచి తుమ్మల చెరువు, వెంకటాపురం, గొందిగూడెం, గొందిగూడెంకొత్తూరు, ఎలకలగూడెం, మనుబోతులగూడెం గ్రామ పంచాయతీల్లోని 19 గిరిజన గ్రామాలకు మిషన్‌భగీరథ నీరు సరఫరా అవుతుంది. గిరిజన గ్రామాలలో త్రీ ఫేజ్ విద్యుత్ సమస్యతో నిరంతరం మిషన్ భగీరథ తాగునీటి సరఫరా చేసేందుకు ఇబ్బంది అవుతోంది. వ్యవసాయ మోటర్లకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా అయినప్పుడు మాత్రమే పంప్‌హౌస్ మోటర్ల ద్వారా గిరిజన గ్రామాలకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేస్తున్నారు. వ్యవసాయ మోటర్లకు అందించే త్రీ ఫేజ్ విద్యుత్ ఒక్కో సారి అంతరాయం కలిగితే తాగునీటి సరఫరా బంద్ అవుతోంది. దీంతో గిరిజనులకు రెండు రోజులకొకసారి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా చేస్తున్నారు. త్రీ ఫేజ్ విద్యుత్ లైన్ ప్రత్యేకంగా ఉంటేనే మిషన్ భగీరథ నీటి ఇబ్బందులు తీరుతాయి.

ఏడాది క్రితమే ప్రతిపాదనలు..

కుర్వాపల్లి కొత్తూరు గ్రామంలోని మిషన్ భగీరథ పంప్‌హౌస్ ద్వారా 19 గిరిజన గ్రామాలకు మిషన్ భగీరథ తాగునీరు సరఫరా చేసేందుకు ఏడాది క్రితమే మిషన్ భగీరథ అధికారులు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. ఏడాది గడవడంతో అంచనాలు పెరగడంతో కొత్తగా త్రీ ఫేజ్ విద్యుత్ లైన్‌కు అధికారులు రూ.36 లక్షలతో ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మొండికుంట సబ్‌స్టేషన్ నుంచి కుర్వాపల్లి కొత్తూరు పంప్‌హౌస్ వరకు త్రీ ఫేజ్ విద్యుత్ లైన్ కోసం విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేయగా మిషన్ భగీరథ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. తొమ్మిది నెలల క్రితం రూ.30 లక్షలతో అంచనాలు వేయగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఇటీవల మరల రూ.36 లక్షలతో అంచనాలు వేసి ప్రభుత్వానికి నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే త్రీ ఫేజ్ విద్యుత్ సమస్య తీరుతుంది. తద్వారా 19 గిరిజన గ్రామాలకు మిషన్ భగీరథ తాగునీరు ప్రతి రోజు సరఫరా అవుతుంది. ప్రభుత్వం స్పందించి త్రీ ఫేజ్ విద్యుత్ లైన్‌కు నిధులు మంజూరు చేయాలని గిరిజనులు కోరుతున్నారు. వేసవికాలంలో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడకుండా స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించాలని గిరిజనులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం..

గిరిజన గ్రామాలకు త్రీ ఫేజ్ విద్యుత్ సమస్యతో మూడు రోజుల కొకసారి మిషన్‌భగీరథ నీరు సరఫరా అవుతోంది. రూ.30 లక్షలతో గతంలో ప్రతిపాదనలు పంపగా మరల ఇటీవల రూ.36 లక్షలతో మరల ప్రతిపాదనలు పంపాం. త్రీ ఫేజ్ లైన్ వేస్తే తాగునీటి సరఫరాకు ఇబ్బంది ఉండదు.

– ప్రశాంత్, ఏఈ, మిషన్‌భగీరథ

తునికాకు ఫ్రూనింగ్ ప్రారంభించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

దుమ్ముగూడెం: రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీలో తునికాకు సేకరణ కోసం టెండర్లు పిలిచి ఫ్రూనింగ్ పనులు ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదరిశ అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. ఆదివారం దమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరంలోని సీపీఎం కార్యాలయంలో మండల కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తునికాకు ఫ్రూనింగ్ సకాలంలో చేపడితేనే ఆకు పెరిగి ప్రజానీకానికి ఆదాయం పెరుగుతుందని అన్నారు. అదేవిధంగా 2016 నుంచి 2021 వరకు తునికాకు కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బోనస్‌ను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, మర్మం సమ్మక్క, యలమంచి శ్రీనుబాబు, ఎండి.మహ్మద్‌బేగ్, సోడి రాంబాబు, వీరభద్రం, సోయం వీర్రాజు, సరియం ప్రసాద్, కొమరం చంటి, వర్సా చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నూతన కమిటీ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా నాయకులు

మణుగూరురూరల్: పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఉన్న బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ నల్లగట్ల రఘు, జిల్లా అధ్యక్షుడు నడిపింటి మధులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అనంతరం పార్టీ నియోజకవర్గ నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా పీక మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శిగా పాయం సింగరాజు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లుగా వజ్జా శ్యామ్, బొమ్మెర రాంబాబు, ఉపాధ్యక్షుడిగా పెరుమాళ్ల మోహన్, ఆరు రఫీక్, కార్యదర్శులుగా డబ్ల్యూసీ కుమార్, కల్తీ మల్లయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎస్‌కె.నవాబ్, ఇసంపల్లి లింగన్న, మహిళా కన్వీనర్‌గా బీఎస్పీ కుమారి, బీవీఎఫ్ కన్వీనర్‌గా యనగంటి సంపత్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఈసీ మెంబర్ పాక వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గుల కరుణాకర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి భాగవతపు సతీష్, నాయకులు రాంబాబు, నీరజ్, ప్రణయ్, రాజు పాల్గొన్నారు.

నేటి నుంచి తాగునీరు సరఫరా

అశ్వాపురం: మండలంలో రథంగుట్ట వద్ద వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, కుమ్మరిగూడెంలో పంప్‌హౌస్‌లో మెయింటెనెన్స్ పనులు పూర్తి అయ్యాయని, పినపాక నియోజకవర్గంలో నేటి నుంచి తాగునీరు సరఫరా పునఃప్రారంభమవుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ ప్రశాంత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం వరకు పినపాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు మిషన్‌భగీరథ నీరు సరఫరా అవుతుందని వెల్లడించారు. సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

క్రాంతి కుమార్ నియామకం

చర్లరూరల్: బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా చర్ల ప్రాంతానికి చెందిన బిట్రగుంట క్రాంతి కుమార్ నియమితులయ్యారు. తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన పనిని బాధ్యతగా నిర్వర్తించి బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్‌లకు క్రాంతి కుమార్ కృతజ్ఞలను తెలిపారు.

పనులకు శంకుస్థాపన

అశ్వాపురం: మండల పరిధిలోని చింతిర్యాల గ్రామ పంచాయతీలోని కట్టంవారిగూడెం గ్రామంలో ఎంపీపీ నిధులతో సుమారు రూ.2 లక్షలతో నిర్మించనున్న డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు షర్ఫియుద్దీన్, సర్పంచ్ కల్లూరి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ ఏనిక రవి, కాంగ్రెస్ మండల నాయకులు యక్కటి పున్నారెడ్డి, యక్కటి సత్యనారాయణరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

చెత్తాచెదారంతో బ్రిడ్జి



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌బీఐ సెంటర్‌లో ఉన్న కట్టువాగు బ్రిడ్జి చెత్తాచెదారంతో, మురుగు నిల్వలతో అధ్వానంగా దర్శనమిస్తోంది. నిత్యం వందల మంది ప్రజలు పలు పనులపై ఎస్‌బీఐ బ్యాంక్‌కు, నిత్యావసరాలు, దుస్తులు, గృహ సామగ్రి కోసం పట్టణంలోని దుకాణాలకు వస్తూ వెళ్తుంటారు. పలువురు చిరు కూరగాయల వ్యాపారులు, పండ్ల దుకాణాదారులు సైతం ఈ బ్రిడ్జి వద్దనే తమ వ్యాపారాలను సాగిస్తుంటారు. బ్రిడ్జి వాగులో చెత్తాచెదారం, మురుగు పేరుకుపోవడంతో వెలువడే దుర్వాసనకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్తాచెదారం, మురుగు పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడే దాక సంబంధిత అధికారులకు పట్టడం లేదు. ఈ సమస్యపై ఎప్పటికప్పుడు పత్రికలు ప్రచురిస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు బ్రిడ్జి ప్రాంతంపై దృష్టి సారించి పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

- మణుగూరురూరల్

ప్రశ్నించాల్సిన అధికారి: ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్, మణుగూరు
ఫోన్ నంబర్: 9849909514

మండలంలో ఎమ్మెల్యే పర్యటన



ఎమ్మెల్యేకు బీపీ చెక్ చేస్తున్న వైద్యులు

దమ్మపేట: మండల పరిధిలో సుడిగాలి పర్యటన చేసిన స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన పాశం రాములబ్బాయి అకస్మాత్తుగా వచ్చిన పక్షవాతంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుడి భౌతికకాయానికి పూలమాలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతకుముందుగా దమ్మపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ హస్పిటల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అదే ఆస్పత్రిలో ఎమ్మెల్యేకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, అత్తులూరి వెంకటరామారావు, పగడాల రాంబాబు, కెవి సత్యనారాయణ, సాయిల నర్సీ, వలీపాషా, రొయ్యల కుమార్, పర్వతనేని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తాం



సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ బాధ్యులు

అశ్వారావుపేటరూరల్: పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్తామని అశ్వారావుపేట జోన్ పామాయిల్ గ్రోవర్స్ సొసైటీ బాధ్యులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. ఆదివారం అశ్వారావుపేటలో జరిగిన సొసైటీ విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ..అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో పామాయిల్ గెలలను క్రషింగ్ చేసి ఓఈఆర్‌ను పరీక్షించే మిల్లును ఏర్పాటు చేయాలని, పామాయిల్ సాగుపై రైతులకు శిక్షణ, రిసెర్చ్ కేంద్రాన్ని స్థానిక వ్యవసాయ కళాశాలకు అనుబంధంగా నెలకొల్పాలని అన్నారు. సాగుకు అవసరమైన అన్ని రకాల పరికరాలను ప్రభుత్వమే రాయితీతో ఇవ్వాలని, ప్రతి నెలా గ్రామాల వారిగా రైతులకు సాగుపై శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు. ఆయిల్‌ఫెడ్ నర్సరీల నుంచి వచ్చే జన్యులోపం, హాఫ్ టైప్, నాసిరకం మొక్కలకు నష్ట పరిహారంతోపాటు ఉచితంగా మొక్కలు, రాయితీ ఇవ్వాలని అన్నారు. భూమికి రికార్డులు లేని రైతులకు సైతం రాయితీ మొక్కలతోపాటు మూడేళ్ల పాటు సబ్సిడీలను అందించాలని అన్నారు. పెండింగ్ ఉన్న రాయితీ బకాలను తక్షణమే విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని వినతి చేశారు. ఈ డిమాండ్‌లను వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరురూరల్: సింగరేణి ఆదివాసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం -2024 క్యాలెండర్లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా స్థానిక ప్రజాభవన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులందరూ కలిసిమెలిసి ఐక్యంగా ముందుకు సాగాలని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఉద్యోగులకు ఏమైనా సమస్యలు తలెత్తితే నేరుగా తనను సంప్రదించాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగులు వాడె అప్పారావు, సువర్ణపాక రాములు, గొప్ప సుధాకర్, పాదాం శ్రీను, తాటి సత్యనారాయణ, చాట్ల బుర్రయ్య, వట్టం కృష్ణయ్య, వట్టం శాంతయ్య, గుమ్మడి రాజేష్, కంగాల సందీప్, పాయం అరుణ్, వట్టం శాంతయ్య, పూనం ముతేష్, వజ్జా వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

ములకలపల్లి: లయన్స్ క్లబ్ ఆఫ్ కిన్నెరసాని, పాల్వంచ, విజయ నర్సింగ్‌హోం కొత్తగూడెం ఆధ్వర్యంలో మండలపరిధిలోని జగన్నాథపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని ఎంపీటీసీ సున్నం సునిత ప్రారంభించగా, మొత్తం 120 మందిని పరీక్షించి, వైద్య చికిత్సలు అందించారు. ఉచితంగా మందులను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు రాయ కేథారేశ్వరరావు, కార్యదర్శి రేపాక ప్రసాదరావు, డిస్ట్రిక్ వైస్-కోఆర్డినేటర్ షేక్ దస్తగిరి, క్లబ్ సభ్యుడు కనకం శరత్‌కుమార్, గ్రామపెద్దలు నాగేశ్వరరావు, గౌస్, రహీం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చర్లలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

చర్లరూరల్: 1998–99లో చర్ల ప్రభుత్వ హైస్కూలులో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా చర్ల ప్రభుత్వ కళాశాల వేదికగా ఆదివారం కలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. చదువుకున్న రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు.

పార్కింగ్ పరేషాన్..



తహసీల్దార్ కార్యాలయం సెంటర్ రహదారిపై నిలిపిన వాహనాల నడుమ రాకపోకలు..

చర్ల: మండలంలో పార్కింగ్ పరేషాన్ చేస్తోంది. వాహనదారులు ఎక్కడబడితే అక్కడ వాహనాలను నిలుపుతుండడంతో ప్రధాన రహదార్లపై రాకపోకలు సాగించే ఇతర వాహనదారులు, పాదచారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నిత్యం ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికీ దీనిని నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం దృష్టిసారించడం లేదు.

మండల కేంద్రమైన అంబేడ్కర్ సెంటర్, బస్టాండ్ సెంటర్, గాంధీ సెంటర్, తహసీల్దార్ కార్యాలయ సెంటర్, పెట్రోల్‌బంక్ సెంటర్, గ్రామ పంచాయతీ సెంటర్లతో పాటు మండలంలోని తేగడ, కలివేరుతోగు (పెదమిడిసిలేరు క్రాస్‌రోడ్), కలివేరు, ఆర్ కొత్తగూడెం గ్రామాలలో ఆటోలు, ట్రాక్టర్లు, బస్సులు, లారీలను ప్రధాన రహదార్లపైనే నిలుపుతున్నారు. రోడ్డు రెండు వైపులా ఇలా వాహనాలను నిలుపుతుండడంతో ఆ ప్రాంతాల మీదుగా వెళ్లే ఇతర వాహనాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భాల్లో ఎదురెదురుగా ప్రయాణిస్తున్న వాహనాలు ఢీకొంటున్నాయి. బస్టాండ్ సెంటర్‌లో జూనియర్ కళాశాలకు వెళ్లే దారికి మధ్యలో ఆటోలను నిలుపుతుండగా, ఆర్టీసీ ఇన్‌గేట్ ఔట్ గేట్లలోనూ ఆటోలు నిలుపుతున్నారు. చర్ల నుంచి హైదబాద్, బీజాపూర్ ఇతర ప్రాంతాలకు నడుస్తున్న ప్రయివేటు బస్సులు సైతం ఇక్కడ రహదార్ల పైనే నిలుపుతున్నారు. అదే విధంగా అంబేడ్కర్ సెంటర్‌లోని నాలుగు రోడ్ల కూడలిలోనూ ఆటోలు ట్రాక్టర్లు, లారీలను నిలుపుతున్నారు. తహశీల్దార్ కార్యాలయం సెంటర్‌లో లారీలను రహదారి మధ్యలోనే నిలిపి దుకాణాదారులు సరుకులు దింపుతుండడంతో ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఇక పాత ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రఘు థియేటర్ సెంటర్, బస్టాండ్ సెంటర్, అంబేడ్కర్ సెంటర్, యూనియన్ బ్యాంక్ సెంటర్‌లలో వ్యాపారులు రోడ్లను ఆక్రమించి తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసుకుని రోడ్లను మూసివేసి వ్యాపారాలు సాగిస్తుండగా, వాటి ముందు ద్విచక్రవాహనాలు, ఆటోలు నిలుపుతుండగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ క్రమంలో నిత్యం ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఇకనైనా పంచాయతీ, ఆర్అండ్‌బీ, పోలీసు శాఖలు చర్ల మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలను నిలుపుతున్నా వాహనదారులపై, రోడ్లను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపైనా చర్యలు తీసు



బస్టాండ్ సెంటర్లోని ప్రధాన రహదారిపై నిలిపిన ఆటోలు